నమస్తే తెలంగాణ

కరీంనగర్

వాతావరణం
గరిష్ఠం 32.7°
కనిష్ఠం 11.4°

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntkarimnagar.com పేజీలు : 20

అనుమానమే పెనుభూతమై..

- భార్య, కొడుకు గొంతు కోసి హత్య చేసిన తండ్రి
- నిందితుడి పరారీ




ఘటనా స్థలంలో బాలమ్మ, చిన్నారి మృతదేహాలు

సీసీసీ నస్పూర్ : అనుమానంతో కట్టుకున్న భార్యతో పాటు 5 నెలల కొడుకు గొంతు కోసి తండ్రి హత్య చేసిన ఘటన ఆదివారం మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ మండలం తీగల్‌పహాడ్‌లోని రాంనగర్ ఏరియాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గూడురు గ్రామానికి చెందిన సంపంగి శ్రీనివాస్ హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో నివాసముంటున్నాడు. నస్పూర్ మండలం తీగల్‌పహాడ్‌లోని రాంనగర్‌కు చెందిన బాలమ్మ(28)ను ఏడాదిన్నర క్రితం వివాహం చేసుకున్నాడు. 5 నెలల క్రితం దంపతులకు బాబు జన్మించాడు. కాగా శ్రీనివాస్ బాలమ్మను అనుమానంతో తరచూ వేధింపులకు గురి చేశాడు. దీంతో ఆమె రాంనగర్‌లోని పుట్టింటికి వచ్చింది. పెద్దల సమక్షంలో రెండు సార్లు పంచాయితీ జరిగింది. గత అక్టోబర్‌లో చివరి సారిగా పెద్దమనుషుల సమక్షంలో జరిగిన పంచాయితీ అనంతరం బాలమ్మను మళ్లీ రంగాపూర్‌కు తీసుకెళ్లాడు. అయినా శ్రీనివాస్ తీరులో మార్పు రాలేదు. మళ్లీ అనుమానంతో వేధింపులకు గురిచేయడంతో బాబుతో పుట్టింటికి వచ్చి ఉంటోంది.

వారం రోజులుగా ఇక్కడే..

భార్య పుట్టింటి వద్ద ఉండడంతో శ్రీనివాస్ క్రిస్మస్ పండుగకు తీగల్‌పహాడ్‌లోని రాంనగర్‌కు వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. తాను రంగాపూర్‌కు వెళ్లననీ, ఇక్కడే ఉంటానని నమ్మించాడు. తరచూ భార్యతో గొడవ పడ్డాడు. ఆదివారం కావడంతో బాలమ్మ ఉదయాన్నే మాంసం కూర వండింది. నిద్ర లేచిన శ్రీనివాస్ భార్యతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో కత్తితో గొంతుకోసి హత్య చేశాడు. అనంతరం కొడుకు (5నెలలు) గొంతు కోయగా మృతి చెందాడు. కాగా శ్రీనివాస్ పరారయ్యాడు.

గతంలో మరో యువతితో వివాహం..

సంపంగి శ్రీనివాస్‌కు గతంలో మరో యువతితో వివాహమైంది. రెండేళ్ల పాటు కలిసి ఉండగా ఇద్దరు పిల్లలు జన్మించారు. అనుమానంతో మొదటి భార్యను వేధింపులకు గురిచేయడంతో భరించలేక పుట్టింటికి వెళ్లింది. ఆమెకు విడాకులు ఇవ్వకుండానే సీసీసీకి చెందిన బాలమ్మతో పెళ్లి నిశ్చయించుకున్నాడు. నిశ్చితార్థం జరిగిన తర్వాత శ్రీనివాస్‌కు మొదటి భార్య ఉన్నట్లు బాలమ్మ కుటుంబసభ్యులకు తెలియడంతో పెళ్లికి నిరాకరించారు. కాగా మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాత బాలమ్మను వివాహం చేసుకున్నాడు.

శ్రీనివాస్‌ది నేర చరిత్ర..

శ్రీనివాస్ పని చేయకుండా జల్సాగా తిరిగేవాడు. డబ్బుల కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు. కరీంనగర్, తదితర పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు ఉన్నాయి. ఇటీవల ఓ దొంగతనం కేసులో జైలుకు సైతం వెళ్లి వచ్చాడు. జైలు నుంచి బయటి వచ్చిన తర్వాత భార్య వద్దకు చేరుకొని ఇక్కడే ఉంటున్నాడు. కాగా ఆదివారం భార్యను, కుమారున్ని అతికిరాతంగా హతమార్చి పారి పోయాడు. కొదిసేపటి తర్వాత వీరి ఇంటి ఎదుట ఉండే బాలమ్మ తల్లి పోచమ్మ వచ్చి చూసే సరికి తల్లీకొడుకులు రక్తపు మడుగులో పడిఉన్నారు. అరుపులు, కేకలు వేస్తూ బయటికి వచ్చి ఇరుగుపొరుగు వారికి విషయం తెలిపింది. స్థానికులు సమాచారం అందించగా సీసీసీ నస్పూర్ ఎస్‌ఐ ఉమాసాగర్ ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్ రావు, ఏసీపీ గౌస్‌బాబా, రూరల్ సీఐ ప్రమోద్‌రావు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఉమాసాగర్ తెలిపారు.



శ్రీనివాస్-బాలమ్మ నిశ్చితార్థం నాటి ఫొటో (ఫైల్)

నిందితుడి కోసం గాలింపు

హుజూరాబాద్ రూరల్: భార్యతో పాటు కొడుకును హత్య చేసి పారిపోయిన శ్రీనివాస్ కోసం హుజూరాబాద్‌లో పోలీసులు గాలింపు చర్యలు మొదలు పెట్టారు. అలాగే శ్రీనివాస్ స్వగ్రామం హుజూరాబాద్ మండలం రాంపూర్‌లో ఉంటున్న అతని సోదరి సుజాత, బావ వెంకటమల్లును ఆదివారం రాత్రి మంచిర్యాల పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

యువకుడి అస్థిపంజరం లభ్యం



అస్థిపంజరాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గంగాధర రూరల్: గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాల గుట్ట వద్ద ఓ యువకుడి అస్థిపంజరం దొరికింది. ఎస్‌ఐ స్వరూప్‌రాజ్ కథనం ప్రకారం.. కొండన్నపల్లిలోని మాల గుట్టపైకి ఆదివారం స్థానిక గొర్రెల కాపరులు గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. గుర్తు తెలియని యువకుడి అస్థిపంజరం కనిపించగా సర్పంచ్‌కు తెలిపారు. ఆయన గంగాధర పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ స్వరూప్‌రాజ్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహం పక్కనే ఉన్న బ్యాగులో వెతుకగా లభించిన ఆధారాల ప్రకారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన మాలెపు స్వామిదాసు(32)గా గుర్తించారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా తండ్రి వచ్చాడు. మృతుడు స్వామిదాసుకు మానసిక స్థితి సక్రమంగా లేక మూడేళ్ల క్రితమే ఇంట్లోంచి బయటికి వెళ్లి, ఇప్పుడు అస్థిపంజరమై కనిపించాడని విలపించాడు. కాగా రెండేళ్ల క్రితమే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతదేహం పక్కనే దొరికిన పురుగుల మందు డబ్బాపై ఉన్న తేదిని బట్టి ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు. అస్థిపంజరాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. స్వామిదాసు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ స్వరూప్‌రాజ్ తెలిపారు.



స్వామిదాసు(ఫైల్)



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

మానసిక వికలాంగుల పాఠశాలలో వేడుకలు

- హాజరైన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని మానసిక వికలాంగుల పాఠశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాగా విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఆయనే విద్యార్థులకు కేకు, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక వికలాంగుల్లో ఆనందం, ఆత్మస్థైర్యం నింపేందుకు పాఠశాలలో రెండేళ్లుగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరికి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. మానసిక వికలాంగ విద్యార్థులు సైతం ఎమ్మెల్యేకు కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి, నాయకులు ఉల్లెంగుల ఏకానందం, మాతంగి లక్ష్మణ్, పొన్నాల సంపత్, వరుకోలు సతీష్, చిందం కిష్టయ్య, ర్యావరాజు, ముప్పిడి హర్షవర్ధన్‌రెడ్డి, పెట్టెం రమేశ్, రావుల రమేశ్, అశోక్, సిల్ల పర్శరాములు, దాసం కమలాకర్, దుర్గాప్రసాద్, సంపత్, రమేశ్, ట్రస్ట్ సభ్యుడు భగవాన్, ఉపాధ్యాయులు రమేశ్, బాలరాజు, రమాదేవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రసమయి

నిర్వాసితులకు న్యాయం చేయాలి

- రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్
- భూనిర్వాసితులతో సమావేశం



మాట్లాడుతున్న రిటైర్డు జస్టిస్ చంద్రకుమార్

శంకరపట్నం: జాతీయ రహదారి 563 విస్తరణలో భాగంగా ఇండ్లు, ప్లాట్లు, వ్యవసాయ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. తాడికల్, అంబాల్‌పూర్, కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో ఇండ్లు, నివేశన స్థలాలు, వ్యవసాయ భూములు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్న నిర్వాసితులు మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చంద్రకుమార్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన పబ్లికేషన్ నిబంధనల మేరకు లేదన్నారు. ఇందులో ఎవరెవరు ఎంతెంత భూములు, ఇండ్లు నష్టపోతున్నారో తెలుపకుండా కేవలం సర్వే నంబర్లను మాత్రమే చూపించడం సరికాదన్నారు. రోడ్డు విస్తరణలో విలువైన ఇండ్లు, ప్లాట్లు, భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడికల్ నుంచి నిర్మించడానికి నిర్ణయించిన బైపాస్ రోడ్డును కొత్తగట్టు శివారు వరకు పొడిగించడంతో నష్టం తగ్గుతుందన్నారు. ఈసందర్భంగా పలువురు బాధితులు తమకు జరిగే నష్టాన్ని చంద్రకుమార్‌కు వివరించారు. అనంతరం ఆయన తాడికల్ నుంచి మొలంగూర్ వరకు రోడ్డు విస్తరణలో కోల్పోయే ఇండ్లు, ప్లాట్లు, వ్యవసాయ భూములను పరిశీలించారు. ఆయన వెంట టీజేఏసీ జిల్లా ఇన్‌చార్జి రాజేశం, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎంపీటీసీ వావిలాల రాజు, కాంగ్రెస్ నాయకుడు మధూకర్, బాధితులు పాల్గొన్నారు.



కొత్తపల్లి: అల్ఫోర్స్ ఈ టెక్నో కళాశాలలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి, విద్యార్థులు

నయా జోష్

- 2018కి ఘనస్వాగతం పలికిన జిల్లా ప్రజలు
- ఆడిపాడిన యువతీయువకులు
- ఉదయం నుంచే పలు చోట్ల వేడుకలు
- ఆత్మీయ ఆలింగనాలతో శుభాకాంక్షలు 10

అర్ధరాత్రి వేళ అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

నూతన నియామకం

జమ్మికుంట: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా మండలంలోని జగ్గయ్యపల్లికి చెందిన ఎల్లస్వామిని నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పరశురాం, కార్యదర్శి బుచ్చన్న ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎల్లస్వామి మాట్లాడుతూ.. తనను నియమించిన, నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన నాయకుడిని పలువురు అభినందించారు.

కరీంనగర్ కల్చరల్

ఎన్నో అనుభావాలు.. అనుభూతులను మిగిల్చి పాత సంవత్సరం గడిచిపోయింది. నేటి నుంచి ఎన్నో ఆశలు.. ఆశయాలు.. ఆలోచనలతో కొత్త సంవత్సరంలో అడుగిడుతున్నాం. ఈ ఏడాదంతా సుభాలతో గడవాలన్నదే అందరి అభిమతం. ఒక్కొక్కరిది ఒక్కో ఆలోచన.. ఒక్కొక్కరిది ఒక్కో ఆశయం.. ఆలోచనలు.. ఆశయాలు నెరవేరాలంటే ఎలా ఉండాలి.. ఈ ఏడాదంతా ఎలా గడవాలో కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు 'నమస్తే తెలంగాణ'తో తమ అభిప్రాయాలు పంచుకున్నారు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని కొందరంటే.. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని మరి కొందరు ఆకాంక్షించారు..

కొత్త ఏడాది.. నూతన ఒరవడి!



■ అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలి ■ 'నమస్తే'తో పలువురు ప్రముఖుల అభిప్రాయాలు

గతంకంటే భిన్నంగా అభివృద్ధి



గత సంవత్సరాల కన్నా భిన్నంగా 2018 సంవత్సరంలో కనీవిని ఎరుగని రీతిలో కరీంనగర్ అభివృద్ధి చెందనున్నది. ఇప్పటికే ప్రారంభించిన పనులన్నీ ఈ ఏడాదిలో పూర్తి కానున్నాయి. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్ అండదండలతో కరీంనగర్ జిల్లా తెలంగాణలోనే అద్భుత పర్యాటక కేంద్రంగా రూపుదాల్చనున్నది. మానేరు రివర్ ఫ్రంట్ పనులు ఈ ఏడాదిలోనే ప్రారంభం కానున్నాయి. 2018 సంవత్సరం చివరి నాటికి చాలా మార్పు జరుగుతుందని భావిస్తున్నా. జిల్లా ప్రజలు సుఖశాంతులతో అభివృద్ధి ఫలాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- గంగుల కమలాకర్ , కరీంనగర్ ఎమ్మెల్యే

ఈ ఏడాదిలో అభివృద్ధి ఫలాలు



ఇప్పటి వరకు నగరంలో చేపట్టిన పనులన్నింటినీ కొత్త సంవత్సరంలో పూర్తి చేయడంపై దృష్టి సారిస్తున్నాం. నగర ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందనున్నాయి. 2017-18 క్యాలెండర్ ఇయర్‌లో రాష్ట్రం నుంచి రెండో ఆర్థిక సంవత్సర నిధులు వచ్చాయి. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయగలిగాం. స్మార్ట్‌సిటీ, మానేరు రివర్‌ఫ్రంట్, కేబుల్‌బ్రిడ్జ్, ఐటీ హబ్ తదితర పథకాలు 2018లో పూర్తి స్థాయిలో అమలవుతాయి. 2017లో అభివృద్ధికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు. కరీంనగర్ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- శశాంక, నగరపాలక మున్సిపల్ కమిషనర్

సుఖశాంతులతో ఉండాలి



కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి.. ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో తీసుకెళ్తుంది. 2018లో అంతకంటే ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది. యువత మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తూ ప్రయోజకులు కావాలి. యువతకు చేయూతనిచ్చేందుకు సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నారు. ప్రజలు నూతన ఆలోచనలతో ప్రశాంత స్వభావంతో, చిరునవ్వులతో విలసిల్లాలి. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- తుల ఉమ, జడ్పీ అధ్యక్షురాలు

సహకారం అందిద్దాం



బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషికి సహకారం అందిద్దాం. ముఖ్యంగా యువత, విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది బంగారు తెలంగాణకు బాటలు వేయాలి. ఈ 2018లో అందరికీ శుభాలు కలగాలి. జిల్లా ప్రజలకు, యువతకు, మేధావులు, సాహితీవేత్తలకు ప్రతీ ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

-ఏనుగు రవీందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

నగరాన్ని సుందరంగా మార్చుతాం



2018 ప్రాముఖ్యత సంతరించుకున్న సంవత్సరం. 2017 సంవత్సరంలో కరీంనగర్‌కు స్మార్ట్ సిటీహోదా వచ్చింది. 2018లో స్మార్ట్‌సిటీ పనులు ప్రారంభించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా.

- సర్దార్ రవీందర్‌సింగ్, కరీంనగర్ మేయర్

పౌర స్పృహ పెరగాలి



మంచి పౌరులుగా జీవించాలనుకోవడం ఈ కొత్త సంవత్సరం నుంచే ఆచరించాలి. సమాజంలో పౌరులందరూ పౌరస్పృహతో ఉండాలి. అప్పుడే ఉత్తమ సమాజం రూపొందుతుంది. ఉత్తమ వ్యవస్థలోనే శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం, ఆత్మగౌరవం సాధ్యమవుతుంది. పౌరులుగా తమ హక్కులు కాపాడుకుంటూ ఇతరులెవ్వరికీ ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలి. మనిషి నిరంతరం సామాజిక చైతన్యం, చరిత్ర వర్తమానం పట్ల అధ్యయనంతో ఉండాలి.

-అన్నవరం దేవేందర్, ప్రముఖ కవి

గీత కార్మిక సంఘం గౌరవ సలహాదారుగా గోపాల్

వీణవంక: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ సలహాదారుగా బొంగోని గోపాల్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కోడూరి పరశురాములు, సెక్రటరీ జనరల్ మ్యాడగోని బుచ్చయ్య ఉత్తర్వులు అందజేశారు. ప్రచార కార్యదర్శిగా రాజమల్లు గౌడ్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తమ నియామకానికి సహకరించిన అందరికీ గోపాల్, రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నల్లగోని రాజారాంగౌడ్, డివిజన్ ప్రచార కార్యదర్శి చేపూరి మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బొంగోని రాజయ్య, సదానందం, శ్రీనివాస్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రత్యేక ప్రార్థనల్లో నాయకులు

జమ్మికుంట: మంత్రి ఈటల రాజేందర్ కుమారుడు నితిన్ జన్మదినం సందర్భంగా ముస్లిం నాయకులు మడిపల్లి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తర్వాత కేక్ కట్ చేశారు. మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సమీర్, హుజూరాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జమీర్, నాయకులు ఇక్బాల్, యాఖుబ్, నసీరొద్దీన్, మహమూద్ పాల్గొన్నారు.



బ్రీత్ అనలైజర్‌తో వాహనదారుడిని పరీక్షిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నగరంలో పోలీసుల విస్తృత తనిఖీలు

కరీంనగర్ క్రైం: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆదివారం కమిషనరేట్ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, ముఖ్య కూడళ్లు, ప్రధాన కార్యాలయాలు, ప్రార్థన స్థలాల వద్ద బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి తనిఖీలు కొనసాగాయి. సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశం ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు.అలాగే పోలీసులు నగరంలో ఆదివారం రాత్రి 9 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో వాహనదారులను ఆపి బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించారు.



వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద..



బస్టాండ్‌లో తనిఖీలు చేస్తున్న సిబ్బంది

మానకొండూర్
ntnews.com ntkarimnagar.com

నూతన సంవత్సర సంబురం

- 2017కు వీడ్కోలు
- 2018కి ఘన స్వాగతం
- ఊరూరా వేడుకలు



గన్నేరువరం: నృత్యం చేస్తున్న చిన్నారులు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండలంలోని 'వాగేశ్వరి' విద్యాసంస్థల్లోని వసతి గృహం విద్యార్థులు ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 2017కు వీడ్కోలు చెప్పి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేక్‌లు కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కొత్త సంవత్సరంలో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులు పాటలపై నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సంబురాల్లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మానకొండూర్ రూరల్: మండలంలోని ముంజంపల్లి, కొండపల్కల, గట్టుదుద్దెనపల్లి, చెంజర్ల, అన్నారం, జగ్గయ్యపల్లి, తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2017కు వీడ్కోలు చెప్పి, 2018కి స్వాగతం పలికారు. గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో యువకులు, చిన్నారులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.

గన్నేరువరం రూరల్: మండల ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే కేక్‌లు కట్ చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు కేక్‌లు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల యువజన సంఘాల నాయకులు, యువత పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని 'స్పార్కిలిన్' హైస్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం ఆటాపాటలతో చిన్నారులు ఆనందంగా గడిపారు.



తిమ్మాపూర్: వాగేశ్వరీలో కేక్ కట్ చేసి కళాశాల డైరెక్టర్‌కు తినిపిస్తున్న విద్యార్థులు



గన్నేరువరంరూరల్: గుండ్లపల్లిలో..



మానకొండూర్‌రూరల్: ముంజంపల్లిలో కేక్ కట్ చేస్తున్న గ్రామస్తులు





తిమ్మాపూర్: వాగేశ్వరీ కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

పరామర్శ



పుల్లమ్మ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మానకొండూర్ రూరల్: మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన దుద్దెడ పుల్లమ్మ, లింగాపూర్ గ్రామానికి చెందిన దాసరి గంగ, గట్టుదుద్దెనపల్లి శివారులోని శంషాబాద్‌కు చెందిన గడ్డి ఎల్లయ్యలు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జీవీ రామకృష్ణారావు, వైస్ ఎంపీపీ సతీష్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నాయకులు తదితరులున్నారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్‌లో ఆరెపల్లి దుర్గయ్య, మొలంగూర్‌లో చీకట్ల కుమారస్వామి ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. జడ్పీటీసీ పొద్దుటూరి సంజీవరెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు గంట మహిపాల్, మరాటి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వీరెల్లి కొమురారెడ్డి, నాయకులు ఉన్నారు.

నగదు అందజేత

తిమ్మాపూర్ రూరల్: ఎల్‌ఎండీ కాలనీలోని మహాత్మనగర్‌లో గల శ్రీ రామ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు దర్శనాల తిరుపతి ఇటీవల మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులకు అభయ విపత్సాహాయం కింద రూ.10 వేలు, సామూహిక బీమా రూ.45 వేలను ఆదివారం శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు గుంటి వెంకటేశ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మడుపు అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు బుర్ర చంద్రయ్య, పాలకవర్గ సభ్యులు తక్కిటి సత్యనారాయణరెడ్డి, మడుపు శ్రీనివాస్‌రెడ్డి, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కంటె పర్శరాములు, రామకృష్ణ, కమలాకర్, దామెర మహేశ్, గణకులు విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

చట్టాల అమలులో కేంద్రం విఫలం

చిగురుమామిడి: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని చట్టాలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని రేకొండలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలను పునర్విభజన చేయాలని తెలుగు రాష్ట్రాలు కేంద్రాన్ని కోరినప్పటికీ స్పందించడం లేదన్నారు. హైకోర్టు విభజన చేస్తామని చెప్పినా కేంద్రం జాప్యం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించకపోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు.




మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

రేకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. అలాగే మిలీనియం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దుడ్డెల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ పర్కాల కొండయ్య, సొసైటీ అధ్యక్షుడు చాడ శ్రీధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బద్దిపడగ రాజిరెడ్డి, పటేల్, ప్రవీన్, మహిపాల్‌రెడ్డి, గంద్రతి భీములు,చాడ శ్రీధర్‌రెడ్డి, వెంకన్న, శివయ్య, మచ్చయ్య, యూత్ క్లబ్ సభ్యులు చింతల శ్రీనివాస్, లంకసిరి శ్రీనివాస్, అప్పాల శ్రీనివాస్, నాయకులు తదితరులున్నారు.

సీఐ, ఎస్‌ఐల బాధ్యతల స్వీకరణ



మానకొండూర్‌రూరల్: బాధత్యలు స్వీకరిస్తున్న సీఐ

మానకొండూర్ రూరల్: మానకొండూర్ సీఐగా బిల్లా కోటేశ్వర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. సమస్యలుంటే నేరుగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.


తిమ్మాపూర్: ఎల్‌ఎండీ ఎస్‌ఐగా వి వెంకటేశ్వర్లు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఠాణాలో ఎస్‌ఐగా పనిచేసిన వై కృష్ణారెడ్డిని వీణవంక పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో కరీంనగర్ రూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లును ఇక్కడికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు ఆయన సాయంత్రం ఠాణాలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలనీ, ఫిర్యాదులుంటే మధ్యవర్తులను ఆశించకుండా నేరుగా ఠాణాకు రావాలని కోరారు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లుకు పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.



గన్నేరువరం: సీఐ బిల్లా కోటేశ్వర్‌తో సిబ్బంది

గన్నేరువరం/గన్నేరువరంరూరల్: గన్నేరువరం ఎస్‌ఐ బిల్లా కోటేశ్వర్ పదోన్నతిపై మానకొండూర్ సీఐగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎస్‌ఐగా వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. కోటేశ్వర్‌కు పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానం చేశారు. అలాగే ఎస్‌ఐ వంశీకృష్ణను ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మండల ప్రజలు సమస్యలుంటే నేరుగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో నూతన వేడుకలను జరుపుకోవాలని కోరారు. తాగి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే కేసు నమోదు చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించారు.

శంకరపట్నం: కేశవపట్నం ఎస్‌ఐగా ఎల్లయ్య గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఎల్లయ్య గౌడ్ ఇప్పటి వరకు కరీంనగర్ సీసీఎల్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించి బదిలీపై కేశవపట్నం వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్‌ఐ శ్రీనుకు సీఐగా పదోన్నతి వచ్చిన విషయం తెలిసిందే. ఎల్లయ్యగౌడ్‌కు శ్రీను శుభాకాంక్షలు తెలిపి బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఎల్లయ్యగౌడ్ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.



శంకరపట్నం: బాధ్యతలు స్వీకరిస్తున్న ఎల్లయ్యగౌడ్



తిమ్మాపూర్: వెంకటేశ్వర్లు



గన్నేరువరంరూరల్: ఎస్‌ఐ వంశీకృష్ణ

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహ్‌లన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెటర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ జోక్యాన్ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధాన తత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ టోనిస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్‌వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖి

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) ఆర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కింది వాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టు స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజెల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మీథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



Mention the number of syllables in any four of the following words

1. family	2. Reign
3. One	
4. Alas	5. Natural
6. Greeting	7. Clearly
8. Arrive	9. Knit
10. Snow	11. Sharp
12. Perpetrate	13. Avidly
14. Relentless	15. Important
16. Pleasure	17. Freeze
18. Mould	19. Disconcerted
20. tournament	21. Friend
22. Eighteen	23. Synonym
24. Absolute	25. Agitate
26. Quick	27. Insolently
28. Knight	29. Tiger
30. Fuming	31. Measly
32. Googly	33. Moral
34. Ridiculous	35. Delightfully
36. mother	37. Friendly
38. Dictation	
39. Corporation	
40. Together	41. Moral
42. Praying	43. Arrive
44. Prepare	45. Widow
46. Forgo	47. Scrutiny
48. Stumping	49. Eye ball
50. Spurious	51. Staunch
52. Liberty	53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r	26. Tomb- b
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- w	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

'నాలో ఒకడు' సీడీ ఆవిష్కరణ

చొప్పదండి,నమస్తేతెలంగాణ: చొప్పదండికి చెందిన యువకులు స్నేహం ఇతివృత్తంగా తీసిన 'నాలో ఒకడు' లఘు చిత్రం సీడీలను అయ్యప్ప ఆలయంలో కాంగ్రెస్ నేత ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆవిష్కరించారు. అలాగే యూట్యూబ్ లో విడుదల చేశారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు గాజుల రాజు, జాగృతి మహిళా కన్వీనర్ దండె రమాదేవీ, పూసాల భూమే, యామర మేశ్, బొడిగె వెంకన్న, చిత్రం దర్శకుడు దూస ప్రశాంత్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న నాయకులు, కళాకారులు

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో సోమవారం ఎమ్మెల్యే బొడిగ శోభ పర్యటించనున్నారని స్థానిక ఏఎంసీ చైర్ పర్సన్ పూడూరి మణెమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే డబుల్ బెడ్‌రూం ఇండ్ల భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మండలంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

చొప్పదండి

ntnews.com ntkarimnagar.com

ఎమ్మెల్యే శోభ చిత్రపటానికి
పాలాభిషేకం



రామడుగు: పాలాభిషేకం చేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ నాయకులు

రామడుగు: మండలంలోని వెంకట్రావుపల్లిలో ఆదివారం స్థానిక చర్చిలో క్రిస్టియన్ మైనార్టీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు జవ్వాజి శేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేద క్రిస్టియన్ మైనార్టీ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి దుస్తులను అందించిన ఎమ్మెల్యేకు మండల క్రిస్టియన్ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. పాస్టర్ గంగయ్య, రాజేశం, కొమురయ్య, రాజు ఉన్నారు.

గంగాధర రూరల్: మండలంలోని ఉప్పరమల్యాలలో ఆదివారం ఎమ్మెల్యే చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాలాభిషేం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ముద్దం జమున మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు.ఈ సమస్యపై స్థానికులతో కలిసి ఎమ్మెల్యే బొడిగ శోభ దృష్టి తీసుకు వెళ్లగా స్పందించి ఎమ్మెల్యే రూ. 1. 76 కోట్లతో 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయించాని తెలిపారు. త్వరలోనే సబ్‌స్టేషన్ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ముద్దం నగేశ్, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, మోతె లక్ష్మారెడ్డి, రైతు సమన్వయసమితి సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



గంగధార రూరల్ : పాలాభిషేకం చేస్తున్న ఉప్పర మల్యాల గ్రామస్తులు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి


చొప్పదండి,నమస్తేతెలంగాణ: చొప్పదండి సర్కిల్ పరిధిలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లోని మద్యం దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ రమేశ్ సూచించారు. ఆయన కార్యాలయంలో ఆదివారం మూడు మండలాల వైన్స్ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మద్యం దుకాణాల్లో చోరీలు చేసేందుకు బీహార్, మహారాష్ట్ర,చెందిన ముఠాలు జిల్లాలో ప్రవేశించినట్లు తెలిసిందన్నారు. నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షాపుల ముందు, వెనుక భాగాలతో పాటు ఫర్మిట్ దుకాణాల్లోనూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. డీవీఆర్‌ను వైన్ షాపులో కాకుండా షాపు దగ్గరలోని వేరొక షాపులో కాని, నివాసగృహంలోకాని అమర్చుకోవాలని సూచించారు. సీసీకెమెరాలు అమర్చు కోని వైన్‌షాపులపై తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సేఫ్టీ మెస్యూర్ యాక్ట్ 2013 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం దుకాణాల వద్ద రాత్రి వేళలో రక్షణకై ఇద్దరు యువకులను వాచ్‌మెన్‌లను నియమించుకోవాలన్నారు. అలారాలను ఏర్పాటు చేసుకొని పోలీస్ స్టేషన్లకు అనుసంధానించుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ చంద్రశేఖర్ ఉన్నారు.



వైన్స్‌నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ

వ్యవసాయానికి 24 గంటల కరెంట్

- ఆనందంలో రైతాంగం
- ఆటోస్టార్టర్లు తొలగించి సహకరించాలి
- విద్యుత్ అధికారుల విజ్ఞప్తి



కరీంనగర్ రూరల్: రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరాపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.. ఈ వరాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 30వ తేదీ తెల్లవారు జామునుంచే నిరంతర విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టామని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటించారు.. అయితే భూగర్భ జలాల పరిరక్షణకు అన్నదాతలు సహకరించాలని కోరుతున్నారు.. వెంటనే మోటార్లకు బిగించిన ఆటో స్టార్టరను తీసివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కరీంనగర్, కొత్తపల్లి మండలాల్లో 10 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలోని 29 గ్రామాలు ఉన్నాయి.. వ్యవసాయానికి 5604 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, ఆటో స్టార్టర్లు 1600పైగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే 200మంది రైతులకు పైగా స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించారని తెలిపారు. కొత్తపల్లి మండలం పరిధిలో 3941 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు. వీటిలో 1800లు ఆటోమెటిక్ స్టార్టర్లతో పని చేస్తున్నాయని వివరించారు. వెంటనే తీసివేయాలని కోరుతున్నారు. ఐదు రోజులుగా ట్రయల్ రన్ చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు రోజుల ముందు నుంచే సాగుకు కరెంట్ సరఫరా చేస్తున్నామని చెప్పారు.


29 నుంచే సరఫరా చేస్తున్నాం..
- ఏఈ వెంకటరమణ

ప్రభుత్వం ప్రకటించిన దాని కంటే మూడు రోజుల ముందు నుంచే సాగుకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నాం.. ఇందుకు ఐదు రోజుల కింద నుంచే ట్రయల్ రన్ నిర్వహించాం. కరీంనగర్ మండల పరిధిలోని నగునూర్‌లో 4 ఫీడర్లు, మొగ్దుంపూర్‌లో 3, చెర్లభూత్కూర్‌లో 3 ఫిడర్ల, బొమ్మకల్‌లో1 చేగుర్తిలో 3 ఫిడర్ల పరిధిలో 24 గంటల కరెంట్ ఇస్తున్నాం..రైతులు ఆటోస్టార్టర్లు తొలగించాలి.. లేదంటే భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదముంటుందని గ్రహించి స్వచ్ఛందంగా ముందుకువచ్చి తొలగించుకోవాలి..

సర్కారుకు రుణపడి ఉంటా..!

- ఎమ్మెల్యే రసమయితో కల్యాణలక్ష్మి లబ్ధిదారు

మానకొండూర్ రూరల్: మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించారు. కాగా గ్రామానికి చెందిన లావణ్య రెండు చేతులు జోడించి రుణపడి ఉంటా సారూ.. అంటూ ఎమ్మెల్యేకు నమస్కరించింది. నా పెళ్లికి కల్యాణలక్ష్మి పథకం కింద రూ. 50 వేలు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చింది.. ఇప్పుడు నాకు పండంటి బాబు పుట్టిండు సారూ.. అంటూ ఆమె రెండు నెలల బాబును ఎమ్మెల్యే చేతుల్లో పెట్టింది. రసమయి బాబును ఎత్తుకొని ముద్దాడుతూ ఆనందం వ్యక్తం చేశారు.


బాబును ముద్దాడుతున్న ఎమ్మెల్యే

చొప్పదండికి రథయాత్ర


స్వాగతం పలికేందుకు వచ్చిన ఆర్యవైశ్యులు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న 1.5 టన్నుల వా సవి మాత పంచలోహ పాదముల నిజపాద రథయాత్ర ఆదివారం చొప్పదండికి చేరు కుంది. రథయాత్రకు మండల ఆర్యవైశ్యసంఘాల సమాఖ్య నేతలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. వైశ్యభవన్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సం దర్భంగా ఆర్యవైశ్య సంఘాల నేతలు మాట్లాడుతూ పెనుకొండ లో ప్రతిష్ఠించ ను న్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 45 టన్నుల మాతా వాసవీ పంచలోహ విగ్రహ ప్రాముఖ్యతను తెలియజేప్పేందుకే ఈ రథయాత్ర చేపట్టారని చెప్పారు.

మినీ థియేటర్ నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ ఫిల్మ్‌భవన్ మొదటి అంతస్తులో మినీ థియేటర్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని కరీంనగర్ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు హామీ ఇచ్చారు. ఫిల్మ్‌సొసైటీ 40వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఫిల్మ్‌సొసైటీల్లో కరీంనగర్ ఒకటన్నారు. కఫిసో శాశ్వత సభ్యులైన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఒప్పించి మినీథియోటర్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరికి ప్రయత్నిస్తానని అన్నారు. సంస్థ సలహాదారులు ఎన్ శ్రీనివాస్, వారాల ఆనంద్ మాట్లాడుతూ కరీంనగర్ ఫిల్మ్‌సొసైటీ మున్ముందు మరిన్ని నూతన కార్యక్రమాలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కఫిసో అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, పొన్నం రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు, సొసైటి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 2018 సంవత్సరానికి గాను ఎన్నికల అధికారి నారెడ్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరాల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా పొన్నం రవిచంద్ర, ఉపాధ్యక్షులుగా కోల రాంచంద్రారెడ్డి, గాజోజు నాగభూషణం, కోశాధికారిగా కొమురవెల్లి వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా మాడిశెట్టి గోపాల్, సయ్యద్ ముజఫర్, రఘురాం, దయాకర్, ఎస్ నారాయణ, రాంచంద్రం, చంద్రమౌళి, ఇస్రత్ సుల్తానా, ఆర్ వెంకటేశ్వర్‌రావు ఎన్నికయ్యారు.


వారాల మహేశ్


పొన్నం రవిచంద్ర

నూతన వత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


రామడుగు: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శోభ

రామడుగు: టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, షానగర్ గ్రామానికి చెందిన సైండ్ల కరుణాకర్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం గంగా ధర లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొడిగ శోభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ సమయం నుంచి పార్టీలో ఉంటూ పార్టీ ప్రగతి కోసం పాటుపడుతున్న కరుణాకర్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఆర్ఎస్ రాష్ట్ర నేత గాలన్న, పార్టీ మండలాధ్యక్షుడు జూపాక కరుణాకర్, నేతలు శ్రీపాల్‌రెడ్డి, కటుకం రవీందర్, సాతర్ల వివేకానంద, జవ్వాజి శేఖర్, పెంటి శంకర్, జుట్టు అంజయ్య, తడగొండ రాజు ఉన్నారు.


గన్నేరువరం రూరల్: తహసీల్దార్ల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్, డైరీని ఆదివారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో రెవెన్యూశాఖ మంత్రి మహమూద్ అలీ ఆవిష్కరించినట్లు తహసీల్దార్ జయంత్ తెలిపారు. సంఘం నేతలు పాల్గొన్నారని చెప్పారు.

సర్పంచ్ ప్రత్యేక పూజలు


స్వాములకు భిక్ష వడ్డిస్తున్న సర్పంచ్

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలకేంద్రంలోని వేంకటేశ్వర-మణికంఠాలయంలో మేజర్‌గ్రామపంచాయతీ సర్పంచ్ ఆరెల్లి శ్రీలక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కత్తిరమేశ్, భూమేశ్, మునిగాల సుధాకర్, స్వాములు, వేంకటేశ్వర సమితి సభ్యులు పాల్గొన్నారు.

చొప్పదండిలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు


తనిఖీ చేస్తున్న పోలీసులు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలకేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు తావివ్వవద్దనే సీఐ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టామని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై గ్రామస్తుల ఆందోళన

కరీంనగర్ రూరల్: మండలంలోని చెర్లభూత్కూర్ శివ కేశవ భక్త మండలి ఆధ్వర్యంలోని ప్రశాంత్ ఆశ్రమ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌పై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ మండలంలోని గ్రామ పంచాయతీ వద్ద నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ రిజిస్ట్రేషన్ వివాదంపై చర్చించారు. కానీ ఈ విషయంపై గ్రామస్తుల మధ్య విభేదాలు రావడంతో నూతన కార్యవర్గ ఎన్నికను ఈ నెల 2కు వాయిదా వేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ నరేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

దుబాయ్‌లో ఎల్లాల శ్రీనివాస్ జన్మదినం

రామడుగు: సామాజికవేత్త, జగిత్యాలకు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దుబాయిలో ఎల్లాల శ్రీనన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుబాయిలో పనిచేసే రా మడుగు మండలం రంగశాయిపల్లికి చెందిన శ్రీనన్న సేవాసమితి సభ్యుడు చిలుముల రమేశ్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. చిలుముల రమేశ్, నెరువట్ల బాబుస్వామి మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో బతికే ఎల్లాల శ్రీనన్న ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాగా రామడుగు మండలం రంగశాయిపల్లిలో కూడా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక యువజన సంఘం నేతలు ఘనంగా జరుపుకున్నారు. దొనకంటి శ్రీనివాస్, భూమేశ్, బాలు, అశోక్ ఉన్నారు.


వేడుకల్లో యూత్ సభ్యులు

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

శంకరపట్నం: తాడికల్‌లోని మార్కండేయ కాలనీలో మార్కండేయనగర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి ఆరాధన, కలశస్థాపన, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. గురుస్వాములు, కన్నె స్వాములతో అర్చకుడు చంద్రమౌళి శర్మ 18 మెట్లకు పడి వెలిగించారు. అయ్యప్ప భక్తుల శరణు గోష, భజనలతో ఆ ప్రాంతం మారుమోగింది. సాయంత్రం దాతలు దుస్స శ్రీనివాస్, దుస్స సాగర్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. అయ్యప్ప దీక్షాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ సేవలో భాగస్వాములు కావాలి

కరీంనగర్ రూరల్: యువత దేశసేవలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని చెర్లభూత్కూర్‌లో శక్తి కేంద్రాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొగ్దుంపూర్ నుంచి చెర్లభూత్కూర్ మీదుగా తాహెర్ కొండాపూర్ వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ సమగ్రతను కాపాడే శక్తి ఒక్క భారతీయ జనతాపార్టీకే ఉన్నదన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకొని బావి తరాలకు అందించాలని ఉద్బోధించారు. ముస్లిం మహిళల రక్షణకే కేంద్రం త్రిబుల్ తలాక్‌పై చట్టం చేసేందుకు సిద్ధమైందన్నారు. అంబేద్కర్, స్వామి వివేకానంద, భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని యువతకు సూచించారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్‌రావు, రమణారెడ్డి, శేఖర్, నారాయణరెడ్డి, నరేశ్, వేణు, మునీందర్, రమేశ్, ప్రదీప్, సంజీవ్, రాము, విజయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బండి సంజయ్



- అర్ధరాత్రి వేళ అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు
- 2018కి ఘనస్వాగతం పలికిన జిల్లా ప్రజలు
- ఆడిపాడిన యువతీయువకులు
- ఉదయం నుంచే పలు చోట్ల వేడుకలు
- ఆత్మీయ ఆలింగనాలతో శుభాకాంక్షలు

న్యూ జోష్





కరీంనగర్: ట్రినిటి కళాశాలలో విద్యార్థులు నృత్యాలు



కరీంనగర్: ట్రినిట్రి కళాశాలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి





కొత్తపల్లి: అల్ఫోర్స్‌లో విద్యార్థులతో కలిసి నృత్యం చేస్తున్న నరేందర్‌రెడ్డి



2018కు జిల్లా ప్రజలు ఆదివారం అర్ధరాత్రి ఘనస్వాగతం పలికారు. యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కొత్త ఏడాదిని స్వాగతించారు. కేక్‌లు కట్ చేసి నోళ్లు తీపి చేసుకున్నారు. అంతకు ముందు పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాతగం పలుకుతూ విందు వినోదాలతో గడిపారు. కరీంనగర్‌లోని పలు విద్యాసంస్థల్లో కొత్త సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాత్రి కేక్ కట్ చేసి 2018ని స్వాగతించారు. నృత్యాలతో విద్యార్థులు హోరెత్తించారు. ఆదివారం రోజంతా నగరమంతా సందడిగా కనిపించింది. జిల్లా కేంద్రంలోని తెలంగాణచౌక్‌లో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కొత్త సంవత్సర ముందస్తు సంబరాలు ఆరంభమయ్యాయి. విద్యాసంస్థలు, హాస్టళ్లలో సాయంత్రం నుంచే కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి ఆత్మీయులకు శుభాకాంక్షలు చెప్పకున్నారు. కుటుంబాల్లోనూ న్యూయార్ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. పలు చోట్ల బాణాసంచా కాల్చారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖ: సంతోషంగా ఉండాలని చర్చిల్లో అర్ధరాత్రి ప్రార్థనలు, ఆరాధనలు చేశారు. జిల్లా కేంద్రంలో చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. పాస్టర్స్ దైవ సందేశం ఇచ్చారు. – కరీంనగర్ కల్చరల్



కొత్తపల్లి: అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థుల సంబరాలు



తిమ్మాపూర్: వాగేశ్వరి కళాశాలలో విద్యార్థుల ప్రదర్శన



కరీంనగర్: నగరంలోని ఓ వైన్‌షాపు ముందు బారులు



కరీంనగర్: వంటల తయారీలో నిమగ్నమైన నిర్వాహకులు



కరీంనగర్: కేక్ కొనుగోలు చేస్తున్న యువతులు

స్వచ్ఛ్ పాఠశాలగా పారమిత



స్వచ్ఛ్ పాఠశాల అవార్డును అందుకుంటున్న శ్రీకర్

కరీంనగర్ స్పోర్ట్స్ : స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో స్వచ్ఛ్ పాఠశాలగా నగరానికి చెందిన పారమిత పాఠశాల అవార్డు పొందింది. స్వచ్ఛ్ సర్వేక్షన్, స్వచ్ఛ్ కరీంనగర్‌లో భాగంగా రెండు రోజుల క్రితం నిర్వహించిన 5కే రన్ అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల తరుపున పారమిత లర్నర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను స్వచ్ఛంగా ఉంచేందుకు రెండు సంవత్సరాలుగా క్షేత్రస్థాయి చర్యలు ప్రారంభించామనీ, దీనిపై విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించామని వివరించారు. అవార్డు రావడంపై పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు, డైరెక్టర్స్ అనూకర్‌రావు, రశ్మిత, వినోద్‌రావు, రాకేశ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు



డ్రైవర్ లింగయ్య దంపతులను సన్మానిస్తున్న డిపో మేనేజర్ ధరమ్‌సింగ్

హుజూరాబాద్ టౌన్: విధి నిర్వహణలో అంకిత భావంతో ఉత్తమ సేవలందించే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆర్టీసీ డిపో మేనేజర్ బీ ధరమ్‌సింగ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం డిపో ఆవరణలో ఆర్టీసీ డ్రైవర్ లింగయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ డిపో, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రమాద రహిత డ్రైవర్‌గా పలుమార్లు అవార్డు తీసుకున్న లింగయ్య సేవలు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరమనీ, వారి సహాయ , సహకారాలతోనే లింగయ్య ప్రమాదం ఎరుగకుండా బస్సును నడిపి లక్షల మందిని వారి గమ్య స్థానాలకు చేర్చి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం డిపో మేనేజర్ ధరమ్‌సింగ్‌తో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్-2 సారయ్య, వివిధ కార్మిక సంఘాల నాయకులు జే రవీందర్, జీ ఉపేందర్, పీఎల్ రావు, టీఎస్ సింగ్, ఎం రవీందర్, సారయ్య, జే సమ్మయ్య, పాషా, తిరుమల్ రావు, శ్రీనివాస్, అశోక్ తదితరులు లింగయ్యను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.

శాంతిభద్రతలకు అందరూ సహకరించాలి

■ హుజూరాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ కృపాకర్



ఇన్‌చార్జి ఏసీపీ కృపాకర్

జమ్మికుంట: కొత్త సంవత్సరంలో అందరికీ శుభాలు కలుగాలనీ, శాంతిభద్రతల పరిరక్షణ కూడా అందరి బాధ్యతని హుజూరాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ కృపాకర్ అన్నారు. ఆదివారం ఆయన జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ కృపాకర్‌కు, సీఐ పింగిళి ప్రశాంత్‌రెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కూడా సిబ్బందికి విషెస్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడారు. పండుగలను, వేడుకలను ప్రశాంతమైన వాతావరణలో నిర్వహించుకోవాలని సూచించారు. తర్వాత పలు కేసుల విషయాన్ని సీఐతో చర్చించారు. ముఖ్యంగా శనివారం జరిగిన సిటీకేబుల్ భాగస్వాముల మధ్య గొడవలు, కేసులపై మాట్లాడినట్లు తెలిసింది. కేసుల పూర్వపరాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. అలాగే గతంలో ఎఫ్‌ఐఆర్‌లపై వివరాలడిగినట్లు తెలిసింది. ఆయన వెంట సీఐ ప్రశాంత్‌రెడ్డి, తదితరులున్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ

■ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నాగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు నాగయ్య

జమ్మికుంట: బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదనీ, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, జిల్లా ఇన్‌చార్జి నాగయ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ వినాయక గార్డెన్‌లో సీపీఎం జిల్లా 8వ మహాసభలు కొనసాగాయి. ఆదివారం చివరి రోజు ముగింపు సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హాజరై మాట్లాడారు. నోట్ల రద్దుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నోట్ల రద్దు తర్వాత తీసుకున్న నిర్ణయాలపై దుయ్యబట్టారు. ప్రజలపై అన్ని రకాల భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జనవరి 1నుంచి 31వరకు సీపీఎం ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకుందని చెప్పారు. సామాజిక న్యాయం, అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగుతామని తెలిపారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే నెల 25న హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు వీరయ్య, నాయకులు గీట్ల ముకుందరెడ్డి, మర్రి వెంకటస్వామి, వెంకట్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, శంకర్, శ్రావణ్, రవి, శేఖర్, సత్యం పాల్గొన్నారు.

వీణవంక ఎస్‌ఐగా కృష్ణారెడ్డి



ఎస్‌ఐ కృష్ణారెడ్డి

వీణవంక: మండల నూతన ఎస్‌ఐగా వై కృష్ణారెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. వీణవంకలో రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ దామోదర్‌రెడ్డి కరీంనగర్ క్రైమ్‌బ్రాంచ్‌కు సీఐగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఎస్‌ఐ కృష్ణారెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనీ, డీజేలు వినియోగించవద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రాంతాల్లో మద్యం తాగినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ దేవారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

హుజూరాబాద్‌టౌన్: పట్టణంలోని కరీంనగర్‌రోడ్డులో కోర్టు ఎదురుగా ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో సైకిలిస్టు నాంపల్లి ఎల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. శంకరపట్నం మండలం లింగాపూర్‌కు చెందిన లింగయ్య సైకిల్‌పై పట్టణానికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా కోర్టు ఎదురుగా ఈ ప్రమాదం జరిగింది. అతడి కుడి కాలు విరగడంతో 108 సిబ్బంది స్థానిక ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నాడు.

బీమా పరిహారం పంపిణీ



పరిహారం పంపిణీ చేస్తున్న సమితి అధ్యక్షుడు

సైదాపూర్: మండలకేంద్రంలోని సైదాపూర్ గ్రామానికి చెందిన పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గూళ్ళ కనుకయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు పైడపల్లి రవీందర్‌లు రూ.25వేల బీమా పరిహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘంలో ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరేలా పోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకుడు భూపెల్లి రవీందర్, డైరెక్టర్లు పున్నం రవీందర్, అనగోని యాదగిరి, కొంరయ్య, రాజేశం, ప్రభాకర్, రాజేశం, అశోక్, గణకులు అఫ్సర్, అనగోని వీరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి



పురస్కారాలు పొందిన విద్యార్థులతో సత్యంగౌడ్, తదితరులు

హుజూరాబాద్ టౌన్: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి మానవ విలువల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల సత్యంగౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ మహిళా కళాశాల వసతి గృహంలోని విద్యార్థినిలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 'క్రమశిక్షణ, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం' అనే ప్రధాన అంశాలపై హాస్టల్ వార్డెన్ ఎన్ రాజమణి అధ్యక్షతన ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు దేన్నైనా సాధించే సమర్థతను అలవర్చుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. డిగ్రీ, పీజీలో ప్రతిభావంతులైన విద్యార్థులు పచ్చిమట్ల కవిత, డోలి మానస, గడిపె జ్యోతి, ఎలబోయిన శ్యామలకు సంస్థ పక్షాన రాష్ట్రస్థాయి పురస్కారాలతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే కవితా సంకలనాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రాంచంద్రం, సంస్థ సభ్యులు గట్ల శ్రీహరి, కొంకట శ్రీనివాస్, లక్ష్మణ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

వీణవంక: మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో అన్ని వర్గాల మద్దతు పొందుతున్నదని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నదన్నారు. పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల్ల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీహెచ్ నరసింహరాజు, నాయకులు చదువు రాజేందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, నరేశ్, సదానందం, రఘు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

సీఐ దామోదర్‌రెడ్డికి సన్మానం



దామోదర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వీణవంక: మండలం నుంచి సీఐగా ఉద్యోగోన్నతితో బదిలీపై వెళ్ళిన దామోదర్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు నల్ల కొండాల్‌రెడ్డి శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించారు. శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మడుగూరి సమ్మిరెడ్డి, ఎంపీటీసీలు ప్రేమలతా రవీందర్‌రావు, నల్లగోని రమేశ్, సంపత్‌లు దామోదర్‌రెడ్డిని సన్మానించారు. అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జమ్మికుంట: పీఆర్టీయూ-2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా స్థానిక విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, రాజయ్య, శివప్రసాద్, తిరుపతి, వాసుదేవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జమ్మికుంట: పేకాట స్థావరంపై శనివారం రాత్రి పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి, వారి వద్ద 16వేల 70 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో యజమాని తన ఇంటినే పేకాట స్థావరంగా చేశారు. పక్కా సమాచారం మేరకు శనివారం రాత్రి పొద్దుపోయాక, ఎస్‌ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు రాజేశ్వర్‌రావు, సంపత్ ఆకస్మిక దాడులు చేశారు. ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

అఖండ శరణుగోష

హుజూరాబాద్ టౌన్: స్థానిక జమ్మికుంట రోడ్‌లోని సంతోషిమాతా సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప అఖండ శరణుగోష కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి వరకు స్వాములు నిరంతర నామ స్మరణ చేశారు. మూల విరాట్టుకు గురుస్వాములు, పూజారులు ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


అయ్యప్ప ఆలయంలో శరణుగోష చేస్తున్న భక్తులు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- నూతన సంవత్సర వేడుకలు
- కేకు కోసి శుభాకాంక్షలు తెలిపిన నగర చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్


హుజూరాబాద్ టౌన్: కేక్ కట్ చేసి తినిపిస్తున్న నగర చైర్మన్ విజయ్‌కుమార్

హుజూరాబాద్ టౌన్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి టీఆర్‌ఎస్వీ, ముస్లిం మైనార్టీ, టీఆర్‌ఎస్ యూత్ విభాగాల ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ కేక్ కట్ చేసి యువకులకు తినిపించారు. వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కొత్త సంవత్సరంలో కొత్త దనంతో మంచి అలవాట్లతో యువత ముందుకు సాగాలని చైర్మన్ పిలుపునిచ్చారు. పలువురు కౌన్సిలర్లు, టీఆర్‌ఎస్ నాయకులు బండ శ్రీనివాస్, గందె శ్రీనివాస్, వెన్నంపల్లి కిషన్, కల్లెపల్లి రోషేందర్, అంపటి సుధీర్, యూత్ నాయకులు పోరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, టేకుల శ్రవన్, వెంకట్‌రెడ్డి, స్వామిరెడ్డి, ఎల్వీ అర్జున్, మురాద్ హుస్సేన్, ఎండీ ముషు, మాడ సందీప్, జీ రాజేందర్, శ్యామ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరహరి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో: ఆదివారం రాత్రి న్యూయర్ వేడుకలను జరిపారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రవికుమార్, ఎస్సైలు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రెడ్డి జాగృతి, టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో: న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి శంతన్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్‌రెడ్డి, అపరాద ముత్యంరాజు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ముందస్తుగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు నూతన సంవత్సర కేకను కట్‌చేశారు. స్వీట్లు పంచిపెట్టారు.


హుజూరాబాద్ రూరల్: న్యూ ఇయర్ వేడుకల్లో కౌన్సిలర్లు


ప్రతిభ డిగ్రీ కళాశాలలో న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ నరహరి

ఈటల నితిన్ జన్మదిన వేడుకలు


విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

హుజూరాబాద్ రూరల్: మంత్రి ఈటల రాజేందర్ కుమారుడు నితిన్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులోని విష్ణు అనాథ శరణాలయంలో టీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అలాగే కావేరి సీడ్ మేనేజర్ దామెర సుమన్‌రావు-స్వాతి దంపతుల కుమార్తె స్విజ్ఞరావు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, టీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, భీమదేవరపల్లి ఎంపీపీ సంగ సంపత్, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

జాగృతిలో యువకుల చేరిక



యువకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న తిరుపతి

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలంలోని భూపాలపట్నంలో తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ మ్యాకల తిరుపతి ఆధ్వర్యంలో పలువురు యువకులు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి తిరుపతి జాగృతి కండు వాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్ర దా యాలను కాపాడుతూ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు మెచ్చి యువకులు జాగృతిలో చేరుతున్నారన్నారు. అనంతరం జా గృతి గ్రామకమిటీ అధ్యక్షుడిగా శ్రీధర్, కోకన్వీనర్‌గా అనిల్‌లను నియమించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండేటి తిరుపతి, కోకన్వీనర్ పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు



సర్పంచ్‌కు మంజూరుపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

గంగాధర: మండలంలోని వెంకటయ్యపల్లి అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ 5 లక్షల నిధులు ఎమ్మెల్యే శోభ మంజూరు చేసినట్లు సర్పంచ్ నరుకుల్ల రాధ తెలిపారు. ఆదివారం గంగాధరలోని ఎమ్మెల్యే నివాశంలో నిధుల మంజూరు పత్రాన్ని సర్పంచ్‌కు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియో జకవర్గంలో అర్థాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ భవనాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అంబే ద్కర్ భవన నిర్మాణానికి నిధులు సరిపోక నిలిచిపోయిందని ఎమ్మెల్యేకు విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే రూ 5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రాజ కీయాలకతీతంగా అభివృద్ధికి పెద్ద పీటవేస్తు నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రావుల లక్ష్మణ్‌గౌడ్, టీఆర్‌ఎస్‌రాష్ట్ర నాయకుడు గాలన్న, నేతలు నరుకుల్ల గంగయ్య, కల్లెపల్లి మల్లయ్య, రావుల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'నందెల్లి' జన్మదినం



ఎంపీపీ సమక్షంలో కేక్ కట్ చేస్తున్న నందెల్లి ప్రకాశ్

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం రేకుర్తిలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం గౌరవ అధ్యక్షుడు నందెల్లి ప్రకాశ్ జన్మదిన వేడుకలు ఆయన అనుచరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేడబుడిగ జంగాల కాలనీలో వార్డు సభ్యులు రాచకొండ నరేష్ ఆధ్వర్యం లో 300 మంది నిరుపేద మహిళలకు చీరలను, అనాధ పిల్లలకు బట్టలను పంపిణీ చేశారు. రజక సంఘం అధ్యక్షుడు పొన్నాల తిరుపతి ఆధ్వర్యంలో కేపీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 33 మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచిత ఇన్సూరెన్స్ రూ.2 లక్షలకు వరకు బీమా కల్పించారు. ఇందులో ఎంపీపీ వాసాల రమేశ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తుల బాలయ్య, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్, పొన్నాల సంపత్, శంకర్, రాము, మునిగంటి లింగయ్య, ఎంపీటీసీ ఏదుల్ల రాజశేఖర్, వార్డు సభ్యులు రహీం, రమేశ్, నతానియల్, నూనె కనుకయ్య, అస్త పురం నర్సయ్య, వడ్ల లక్ష్మీరాజం, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంగుబాయ్ భీందేవర ఉత్సవాలు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలంలోని గుమ్లాపూర్‌లో ఆదివాసీల ఆరాధ్య దైవమైన జంగుబాయ్ భీందేవర ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన తెగ సంప్రదాయం ప్రకారం పెర్సాపెన్(పోశమ్మ తల్లి) పూజలతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదివాసీ సంఘం రాష్ట్ర నేత సిడామ్ అర్జున్ ప్రత్యేక పూజలు చేసి ఆదివాసీ దర్బార్ నిర్వహించారు. దర్బార్‌లో జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి మాట్లాడుతూ గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ కల్పించి, జంగుబాయ్ ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలాధ్యక్షుడు కోట శ్రీనివాస్, గర్రెపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షుడు కోట మల్లేశం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

శంకరపట్నం: మొలంగూర్ గ్రామానికి చెందిన మోరె సాయి ప్రసాద్ అనే యువకుడు ఆదివారం మొలంగూర్ నుంచి ఆముదాలపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మొలంగూర్ శివారులోని బొడగుట్ట వద్దకు వెళ్లగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, వారు వెంటనే హుజూరాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.


వృద్ధుడి సజీవ దహనం

కోరుట్ల : ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకొని ఓ వృద్ధుడు సజీవ దహనమైన ఘటన కోరుట్ల మండలం వెంకటాపూర్‌లో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నూతిపెల్లి పోత లింగయ్య (85) ఓ గుడిసెలో నివాసం ఉంటున్నాడు. శనివారం రాత్రి కోడలు, కూతురు భోజనం ఇచ్చి వెళ్లారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో దీపం వెలిగించారు. అర్ధరాత్రి దీపం కింద పడడంతో గుడిసెకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు గమనించి చల్లార్చేలోపే లింగయ్య మృతి చెందాడు. కూతురు వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రియల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved

• ఎలక్ట్రిసిటీ, డ్రైనేజ్, అన్ని సౌకర్యాలు
ఔటర్ రింగ్ రోడ్ 1.5 కి.మీ.
• 24x7 సెక్యూరిటీ, 4 కి.మీ. దూరంలో MMTS రైల్వే స్టేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు.
9849588299

WANTED DEVELOPMENT SITES

అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056, 79816 16367

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమన్‌గల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont: 8885731233 9948033142

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి జిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD డైరెక్టర్
9010708466

APPROVED LAYOUT
L.P.No.: 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★స్టాఫ్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★1) కుళాయిలో నీరు తక్కువగా వస్తుంటే 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వస్తుంటే AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులలో లభించును. ఇన్‌స్టెక్ట్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్) 300/500 గ|| ప్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టైటి||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్కా రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వైజ|| హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా, మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాట్లు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌చేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాన్స్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్, గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

JB'S SERENE CITY hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ ఫ్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హా|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను
★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కలింనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేశేశ్వర్ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాట్లు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రా, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టీ నుండి 10 లక్షల చిట్టీ వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయాణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144.
NT-186362

★శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ :9949243621.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్ష్మీ నిలకడ, వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622.
NT-186362

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్లి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★1) కుళాయిలో నీరు తక్కువగా వస్తుంటే, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వస్తుంటే AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులలో లభించును, ఇన్‌స్టెక్ట్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ 6½-2000 fts, 5''- 900 fts, 4½-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాటర్ స్పోర్ట్స్‌కు మంచి అవకాశాలు

- త్వరలో పర్యాటక హబ్‌గా మానేరు తీరం
- మున్సిపల్ కమిషనర్ శశాంక
- కేసీఆర్ కయాకింగ్ కనోయింగ్ వాటర్‌స్పోర్ట్స్ మారథాన్ చాంపియన్స్ పోటీలు ప్రారంభం
- విజేతలకు బహుమతులు



మానేరు తీరంలో బోటింగ్ చేస్తున్న కమిషనర్, కార్పొరేటర్, ఇతర ప్రముఖులు



పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్ శశాంక





పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాలో వచ్చే ఏడాది టూరిజం, వాటర్ స్పోర్ట్స్‌కు మంచి అవకాశాలు ఉంటాయనీ, వీటికోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందని మున్సిపల్ కమిషనర్ శశాంక, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ పేర్కొన్నారు. కేసీఆర్ ఓపెన్ కయాకింగ్ కనోయింగ్ వాటర్‌స్పోర్ట్స్ మారథాన్ చాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం మానేరు డ్యాంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, మానేరు తీరం త్వరలో పర్యాటక కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. వాటర్ స్పోర్ట్స్‌కు ఆదరణ పెరుగుతుండడం శుభపరిణామమని తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన అఖిల, జే సాత్విక, పీ సింధూజ (గోల్డ్), స్రుతేజ, భవ్య, కే నరసింహరాయుడు (సిల్వర్), చందన, గౌతమ్ (కాంస్యం)కు బహుమతులు ప్రదానం చేశారు. కయాకింగ్ కనోయింగ్ రోయింగ్ వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఆనంద్ రెస్క్యూ, లైఫ్ సేవింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చాంపియన్‌షిప్ పోటీల్లో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, లేక్ ఎస్ఐ రవి, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ అధ్యక్షురాలు జంకుటి రేణుక, జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేని శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు రాజేశ్వరశర్మ

కరీంనగర్ కల్చరల్: డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య కేంద్రం డాక్టర్ పద్మజ, వినయ్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక భగత్‌నగర్ శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో పదునెట్టాంబడి పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మంగళంపల్లి రాజేశ్వర్‌శర్మ, డింగిరి చాణక్యతో అయ్యప్పస్వామికి ఫల పంచామృతాభిషేకం నిర్వహించి, రకరకాల పూలతో విశేష అలకంరణ చేశారు. భజనపరులు పాడిన భక్తి పాటలు భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకుడు పంజాల వేణుగోపాల్‌గౌడ్, శ్రీనివాస్, గడప నాగరాజు, శ్రీధర్, రమేశ్, సత్యానారాయణ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మార్మోగిన శరణుఘోష

కరీంనగర్ భగత్‌నగర్ శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప నామస్మరణ, శరణుఘోషతో మార్మోగింది. ఆదివారం ఉదయం పలువురు అయ్యప్ప స్వాములు స్థానిక భగత్‌నగర్ అయ్యప్ప దేవాలయంలో ప్రధాన అర్చకుడు మంగళంపల్లి రాజేశ్వరశర్మ స్వాములకు ఇరుముళ్లు కట్టి శబరిమలకు సాగనంపారు. డింగిరి చాణక్యచార్యులు, కంకణాల విజేందర్ రెడ్డి, సంపత్, సింగిరెడ్డి భూంరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గంగాధర్, గడప నాగరాజు , వేణుగోపాల్, పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకుసాగాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కలెక్టరేట్/కొత్తపల్లి/కరీంనగర్ కల్చరల్: నూతన సంవత్సరంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సూచించారు. ఆదివారం రాత్రి స్థానిక ట్రినిటి కళాశాలల మేన్ క్యాంపస్‌లో నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలల చైర్మన్ డీ ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో..

కొత్తపల్లి మండల కేంద్రం శివారులోని అల్ఫోర్స్ ఈ టెక్నో జూనియర్ కళాశాలలో ఎస్టీమ్-2018 పేరిట నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకలు అలలరించాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. విద్యార్థినుల నృత్యాలు అలరించాయి.

పలు కళాశాలల్లో..

ఎస్వీజేసీ కళాశాలలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాళ్లు ఎంవీ వరప్రసాద్, కాంతాల రాంరెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరిక్రిష్ణ, సంతోష్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. సానిక భగవతి-ఆర్విన్‌ట్రీలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆట, పాటలు అలరించాయి. చైర్మన్ రమణారావు పాల్గొన్నారు. పద్మనగర్, మంకమ్మతోటలోని మానేరు విద్యాసంస్థల్లో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ కడారు అనంతరెడ్డి పాల్గొని, కేక్ కట్ చేశారు. డైరెక్టర్ కడారు సునీతరెడ్డి, ప్రిన్సిపాల్ సీపీ జాన్సన్, రాజుచాకో పాల్గొన్నారు.



అల్ఫోర్స్‌లో విద్యార్థినుల సంబురాలు



ట్రినిటిలో..



అల్ఫోర్స్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



ఎస్వీజేసీ కళాశాలలో కేక్ కట్‌చేస్తున్న యాజమాన్యం

ఉద్యమ సమయంలోనే పథకాల రూపకల్పన

- నేటి పథకాలు నాటి శ్రీ కృష్ణ నివేదిక అంశాలే..
- ఎంపీ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న ఎంపీ వినోద్‌కుమార్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో నేడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్నింటికీ తెలంగాణ ఉద్యమ సమయంలోనే రూపకల్పన చేశామని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల మంత్రి కేటీఆర్ నివాసంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, నేడు తెలంగాణలో అమలవుతున్న చాలా కార్యక్రమాలు నాడు రాష్ట్ర ఏర్పాటు కోసం వేసిన శ్రీకృష్ణ కమిటీ నివేదికలో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రంలో అధిక శాతమున్న బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయం ఉపాధి పథకాలు ప్రకటిస్తుంటే, ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. నాడు ఉద్యమ పార్టీ టీఆర్ఎస్ తరపున ప్రొఫెసర్ జయశంకర్, తాము వెళ్లి శ్రీకృష్ణ కమిటికి నివేదిక ఇచ్చామనీ, అందులోనే రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి ఎలా జరుగుతుందో వివరించామన్నారు. దూరదృష్టితో సీఎం కేసీఆర్ చేసే ఆలోచనలు భవిష్యత్తుతరాలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. 2017ను బడుగు బలహీన వర్గాల నామ సంవత్సరంగా చెప్పుకోవచ్చని అభిప్రాయపడ్డారు. గడిచిన ఏడాదిలో సీఎం కేసీఆర్ బీసీ,ఎస్సీ, ఎస్టీల కోసం అనేక పథకాలు ప్రకటించారనీ, అవన్నీ 2018లో అమల్లోకి రానున్నాయని స్పష్టం చేశారు. సమైక్య పాలనలో చచ్చుబడిన కులవృత్తులకు జీవం పోసేందుకు రజకులకు వాషింగ్‌మెషీన్లు, నాయీ బ్రాహ్మణులకు అధునాతన సెలూన్లు, యాదవులకు గొర్రెలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్లలో మెగా పవర్‌లూమ్ క్లస్టర్, టెక్స్‌టైల్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి కేటీఆర్, తాను కేంద్ర మంత్రులను కలిశామన్నారు. తాము కోరిన అంశాలపై వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

దేశంలోనే తొలిసారి రైతుకు 'పెట్టుబడి'

- కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాలకు నీరు
- నేటి నుంచి 24 గంటల విద్యుత్
- అన్ని వర్గాలకూ రాష్ట్ర సర్కారు ప్రాధాన్యం
- రాష్ట్ర ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

సుల్తానాబాద్: దేశంలోనే మెట్టమెదటిసారిగా రైతుకు పెట్టుబడి పెట్టిన ఘనత టీఆర్ఎస్ సర్కారుకే దక్కుతున్నదని రాష్ట్ర ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టిన మేరకు కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. పథకాలను ప్రవేశ పెట్టడంలో దేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. నదులను అనుసంధానం చేసి నీటిని పొదుపు చేసి కరువు కాలంలో ఉపయోగించుకుంటున్నామని పేర్కొన్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి మెదటిసారిగా నీరు తెచ్చుకున్న ఘనత టీఆర్ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. జర్మన్ టెక్నాలజీతో చేస్తున్న పనుల ద్వారా రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎస్సారెస్పీలో నింపేందుకు కసరత్తు చేస్తున్నారని వివరించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటికే 37 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిచామనీ, పోస్టులను భర్తీచేశామని తెలిపారు. కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేశామనీ, బీసీల అభ్యున్నతికి కేసీఆర్ నూతన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని తెలిపారు. కేజీ టూ పీజీ విద్యను విజయవంతంగా నిర్వహిస్తున్నామనీ, వైద్య పరంగా కేసీఆర్‌కిట్‌లో ప్రభుత్వ దవాఖానలకు ఆదరణ పెరిగి, గతంలో ఉన్న అపనమ్మకం తొలిగిపోయిందన్నారు. ఎస్సీలకు 95 శాతం, బీసీలకు, ఇతర కులాలకు 50 శాతం రాయితీ కల్పించిందన్నారు. అలాగే, రైతులకు నూతన సంవత్సరం కానుకగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఎస్సారెస్పీ కాలువలపై ఆధారపడిన రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. నీటిని పొదుపుగా వాడుకొని, ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు కాంపెల్లి నారాయణ, గడ్డం సత్యనారాయణ, పడాల సతీశ్‌గౌడ్, రాజోజుల శివ ఉన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

హౌసింగ్‌బోర్డుకాలనీ: హనుమాన్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో సూమారు 100 మంది మహిళలు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు గుండా రాజశేఖర్, వనపర్తి సత్యనారాయణ, సురేశ్, పాత సత్యనారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

'న్యాయం జరిగేదాకా పోరాటం'



మాట్లాడుతున్న పొలాడి రామారావు

ముకరంపుర: అగ్రకుల పేదలకు విద్యా, వైద్య ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించి, సమన్యాయం జరిపే దాకా ఓసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో సంఘటితంగా ఉద్యమిస్తామని ఓసీ సంఘాల సమాఖ్య తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి పోలాడి రామారావు పేర్కొన్నారు. సమాఖ్య ఉద్యమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక, మహాగర్జన సభల నిర్వహణపై ఉమ్మడి జిల్లా ఓసీ జేఏసీ సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశానికి రామారావు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించే విధానాన్ని రద్దు చేసి, ప్రతిభ, సీనియారిటీ ఆధారంగా ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. రూ. 3 వేల కోట్లతో ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి రాధాక్రిష్ణారెడ్డి, ఉమ్మడి జిల్లా ఓసీ సంఘాల చైర్మన్ చెన్నమనేని పురుషోత్తమరావు, ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షుడు తాటిపల్లి రాజన్న, దీపక్‌బాబు, జనగామ తిరుపతిరావు, పోలాడి వంశీధర్‌రావు పాల్గొన్నారు.

తొమ్మిది మంది పోలీసులకు సేవా పతకాలు

కరీంనగర్ క్రైం: రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు ప్రకటించిన సేవా పతకాల్లో జిల్లాలో 9 మందిని వరించాయి. ఇందులో గంగాధర పోలీస్ స్టేషన్‌కు చెందిన జీ కోటేశ్వర్‌రావు, నాంపెల్లి శ్రీనివాస్‌కు కఠిన సేవా పతకం, కరీంనగర్ ఐటీ కోర్ టీం ఇన్‌చార్జి ఎండీ ఖురేషి, పీటీసీ ఎస్ఐ ఎండీ అంజద్ అలీకి ఉత్తమ సేవా పతకం, సీఐడీ ఎస్ఐలు జీ గణపతి చంద్రశేఖర్, ఎండీ అబ్దుల్ అజీజ్, సీహెచ్ హనోక్, సీసీఎస్ కానిస్టేబుల్ ఠాకూర్ సురేంద్ర పాల్‌సింగ్, ఏసీబీ కానిస్టేబుల్ ఏ నర్సయ్యకు సేవా పతకాలు లభించాయి.

7న మహిళలకు ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ హెల్త్: 'రెయిన్ బో స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో జనవరి 7న ఐఎంఏ హాల్‌లో గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని డాక్టర్ ఝాన్సీ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే, ప్రతినెలా మొదటి ఆదివారం 30 ఏళ్లు పైబడిన మహిళలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష, రొమ్ము క్యాన్సర్ పరీక్ష చేస్తామని చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు కళాభారతిలో రంగవల్లుల పోటీలు

కరీంనగర్ కల్చరల్: 'అమ్మ స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో నేడు కళాభారతిలో మహిళలు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పీ సుజాతారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఏడాది జనవరి 1న ఉదయం 10 గంటలకు ఈ పోటీలను నిర్వహిస్తామనీ, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతుల ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9989455609 సెల్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

'జయప్రదం చేయాలి'

హౌసింగ్‌బోర్డుకాలనీ: జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న మహర్ (మాల) అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ప్రతి ఏడాది మొదటి రోజున మహర్ (మాల) అమరవీరుల స్మృతి వందన కార్యక్రమం చేసేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాల్లోని అంబేద్కర్‌వాదులు, మాలమహానాడు, మాల సంఘాల బాధ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కటిక రాజమౌళి, మేడి మహేశ్, నల్లాల కనకరాజు, బొగ్గుల మల్లేశం, మాదరి శ్రీనివాస్, దండి రవీందర్, సదానందం, ఇరుకుల్ల యాదగిరి, పురం హరిశంకర్, మంత్రి రవి, కర్ర మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు..

కరీంనగర్ కల్చరల్: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు శాసన మండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, 2018లో ఉపాధ్యాయులు నూతనోత్తేజంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలన్నారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పల్లెపాటి వేణుగోపాల్‌రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయేంద్రరెడ్డి, కూర శ్రీనివాస్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్, జిల్లా బాధ్యులు పీ కిషన్, శ్రీనివాస్, కవిత, జ్యోతి, రామకృష్ణ, శ్యామల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.







రేపు ఉమ్మడి జిల్లా
ప్రైవేట్ దవాఖానల బంద్

హౌసింగ్‌బోర్డుకాలనీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ జనవరి 2(మంగళవారం)న దేశవ్యాప్తంగా ప్రైవేట్ దవాఖానలు, నర్సింగ్ హోంలు మూసివేయాలని నిర్ణయించినట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, ఆనంద్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రైవేట్ దవాఖానలు, నర్సింగ్ హోంలు ఒక రోజు బంద్‌ను పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గుర్తించాలని ఉమ్మడి జిల్లా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐలకు పోస్టింగ్‌లు

కరీంనగర్ క్రైం: జిల్లా పోలీస్ శాఖలో 2009 బ్యాచ్‌కు ఉద్యోగోన్నతులు కల్పించడంతో ఖాళీ అయిన స్థానాల్లో పోస్టింగ్‌లు ఇస్తూ సీపీ కమలాసన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ -1టౌన్‌లో పని చేస్తున్న ఎస్ఐ వంశీకృష్ణ గన్నేరువరానికి, ఎల్ఎండీ ఎస్ఐ కృష్ణారెడ్డిని వీణవంకకు బదిలీ చేశారు. సీసీఎస్‌లో పని చేస్తున్న ఎస్ఐ ఎల్లయ్యగౌడ్‌కు శంకరపట్నం, రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఎల్ఎండీకి బదిలీ అయ్యారు.

ఏఎస్ఐలకు ఉద్యోగోన్నతులు

కరీంనగర్ క్రైం: జిల్లా పోలీస్ శాఖలో పని చేస్తున్న ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్ఐలుగా ఉద్యోగోన్నతి లభించింది. కొత్తపల్లి ఏఎస్ఐ లక్ష్మీరాజం, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ లక్ష్మారెడ్డి ఎస్ఐలుగా ఉన్నతి పొందారు.

రిటైర్డ్ పోలీసులకు సన్మానం

కరీంనగర్ క్రైం: విరమణ పొందిన పోలీసులను ఆదివారం అదనపు డీసీపీ(లా అండ్ ఆర్డర్) ఎన్. శ్రీనివాస్ సన్మానించారు. ఉద్యోగ విరమణ పొందిన సీఎస్‌బీ ఎండీ వహీదుద్దీన్, సీఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బీ ఓంకార్‌ను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. పెన్షన్ పత్రాలు, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ, భద్రత, టీఎస్‌జీఎల్ఐసీ, జమ అయిన మొత్తాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం. సురేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రవికాంత్, లేక్ ఎస్ఐ వీ రవి పాల్గొన్నారు.


రిటైర్డ్ పోలీసులను సన్మానిస్తున్న సీపీ





